పెరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్

అధికారులకు సూచనలు ఇస్తున్న సబ్‌కలెక్టర్

ప్రజాశక్తి-పాడేరు: ఈ నెల 26న జరగనున్న భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సిఎహెచ్ పాఠశాల మైదానంలో వేడుకలు నిర్వహించనున్న పెరేడ్ గ్రౌండ్‌ను సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ బుధవారం పరిశీలించారు. గణతంత్ర వేడుకలకు అతిథుల ఆహ్వానం, వేదిక, పోలీసు కవాతు, విద్యార్థుల కవాతు, శకటాల ప్రదర్శన, ఇతర విన్యాసాలు, అతిథుల సీటింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ త్రినాథరావు నాయుడు, డిఇఇ ధ్రువకుమార్, డిఆర్ డిఎ పిడి వి. మురళి, డిపిఆర్‌ఓ గోవింద రాజులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో పోస్టులను

ఆదివాసీలతోనే భర్తీ చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరు మెడికల్ కళాశాలలో 244 పోస్టులకు ఆధివాసులతోనే భర్తీ చేసి, గిరిజనేతరులకు కేటాయించిన పోస్టులు తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రాంతంలో జివో 3 రద్దు కావడంతో పాడేరు మెడికల్ కళాశాలలో, ఏకలవ్య స్కూల్స్, ఐసిడిఎస్ తదితర శాఖల్లో గిరిజనేతరులతో భర్తీ చేయడంతో స్థానిక ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. పాడేరు మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న 244 పోస్టులకు 15 వేలకు పైగా దరఖాస్తు వచ్చాయంటే నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రంగా ఉందో స్పష్టంగా గిరిజన ప్రాంతంలో కనిపిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాడేరు మెడికల్ కళాశాలలో వందశాతం పోస్టులను స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేయాలని, గిరిజనేతరులకు కేటాయించిన పోస్టులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు జివో 3 రద్దు తో తీవ్ర అన్యాయం జరుగుతుందని, తక్షణం ప్రభుత్వం స్పందించి జిఒ పునరుద్ధరణ చేసి షెడ్యూల్ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకం చట్టం తేవాలన్నారు. లేకుంటే గిరిజన యువత, నిరుద్యోగులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

నేటి నుంచి కొత్తపల్లి జలపాతం మూసివేత

ప్రజాశక్తి-పాడేరు: జి.మాడుగుల మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం కొత్తపల్లి జలపాతాన్ని ఈ నెల 24 తేదీ నుండి 27 వరకు మూసి వేయడం జరుగుతోందని గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జల పాతం ఆధునీకరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు .నాలుగు రోజులు పర్యాటకులను ప్రవేశం రద్దు చేయాలని కొత్త పల్లి జలపాతం సిబ్బందిని ఆదేశించారు. పర్యాటకులు గమనించి సహకరించాలని కోరారు. సుందరీకరణ అనంతరం ప్రవేశం కల్పిస్తామని చెప్పారు.

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

ప్రజాశక్తి-పాడేరు: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్‌కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది.

ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఏడాది ఓటర్ల జాబితా తయారీలో, సమ్మరీ రివిజన్ లో విశేస కృషి చేసి ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ను ఎంపిక చేశారు. ఈ నెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్న కార్యక్రమంలో కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఈ అవార్డును స్వీకరిస్తారు. కలెక్టర్ తో పాటు జిల్లాలో మరో నలుగురు అధికారులు, సిబ్బంది కూడా బెస్ట్ ఎలెక్టోరల ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికైనట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్. లోకేశ్వర్ రావు, రంపచోడవరం తహసిల్దార్ పి. రామకృష్ణ, పాడేరు పిఎస్ నంబర్ 153 బిఎల్ఓ వి.సౌందర్య, అరకు పిఎస్ నంబర్ 294 బిఎల్ఓ కె. సుదర్ రావు లు ఎంపికయ్యారు.

సెల్ టవర్ల స్థలాల సర్వేను వేగంగా పూర్తి చేయండి

- కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-పాడేరు: అధికారులు సమన్వంతో సెల్ టవర్ల సర్వే వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ, నెట్ వర్క్ ఆపరేటర్లు సంయుక్తంగా జాయింట్ సర్వే పూర్తి చేసి సెల్ టవర్ల నిర్మాణాలు చేపట్టాల పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాలయం నుండి ఐటిడిఏ పి.ఓ, సబ్ కలెక్టర్, అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు, బి ఎస్ ఎన్ ఎల్, జియో, ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెల్ టవర్ల నిర్మాణానికి ఎదరవుతున్న స్థలాలు పరిశీలించి సమగ్రమైన సర్వే చేసి ప్రతిపాదిస్తే జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి అనుమతులు జారీ చేస్తామన్నారు. సర్వే రిపోర్టులు వెంటనే సమర్పించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్సో ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ డిఎఫ్ఓ సందీప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఇ ఇ టి. కొండయ్య పడాల్, జియో, ఎయిర్ టెల్, బిఎస్ ఎన్ ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎం గొడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-పాడేరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఇవిఎం గొడౌన్లను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ గురువారం మాసంతపు తనిఖీ చేసారు.

ఇవిఎం గొడౌన్ తాళాలు తెరుస్తున్న కలెక్టర్

అరకువ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్టి), పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్టీ) రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్టీ), అరకు వ్యాలీ పార్లమెంటు నియోజక వర్గం (ఎస్టీ) గొడౌన్లకు సీలు వేసిన తాళాల సీళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసామన్నారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, పాడేరు డిప్యూటీ తహశీల్దార్లు లక్ష్మణమూర్తి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వైఎస్ఆర్ సిపి, బిజెపి, టిడిపి పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న గిరిజనులు

నిర్వాసిత గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల భవనం నిర్మాణంకు భూములు ఇచ్చిన తమకు న్యాయం చేయాలని కోరుతూ బాదిత గిరిజనులు గురువారం నిర్మాణం చేపడుతున్న పాఠశాల భవనం ఎదుట కంచెను వేసి నిరసన ఆందోళన చేపట్టారు. ఉపాధి కల్పిస్తామని చెప్పడంతో సాగు చేసుకుంటున్న భూములను ఇచ్చామన్నారు. ఇప్పటికి తమకు ఎటువంటి ఉద్యోగం పాఠశాలలో కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమకు ఉపాధి కల్పించి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

భూ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి -ముంచింగిపుట్టు: ఇటీవల చేపట్టిన రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించాలి తహసిల్దార్ నర్సమ్మ తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భూ తగాదాలు, తండ్రి కొడుకుల పంపకాలు, అన్నదమ్ముల వాటా, తాతల పేరిటనున్న పట్టాలను కుమారులకు మార్పిడి చేసే అనేక అర్జీలను పరిశీలన చేసి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తున్నామన్నారు. సర్పంచి, ఎంపీటీసీలు వారి పంచాయితీ పరిధిలోని దరఖాస్తులను పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించే విధంగా సహకరించాలని తహసిల్దార్ కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎస్డి భూపతి రావు, ఆర్ఐ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ కామరాజు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభాలు

ప్రజాశక్తి అరకులోయ రూరల్: అనంతగిరి మండలంలో పల్లు అభివృద్ధి పనులకు గురువారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, అనంతగిరి ఎంపిపి శెట్టి నీలవేణి, ఎస్టీ కమిషన్ సభ్యులు కొర్రా రామలక్ష్మిలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, అనంతగిరి సిపిఎం జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ, అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయితీ సీతంపేట గ్రామంలో 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనకు చేయడం జరిగిందన్నారు. కొండిభ పంచాయితీ కొండిభ గ్రామంలో 10 లక్షలతో నిర్మించిన నీటి సరఫరా ఇంటింటా పైపు లైన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. టోకురు గ్రామంలో జడ్పిటిసి నిధులతో 8 లక్షలు, ఎంపిపి నిధులు 3 లక్షలు మొత్తం 11 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేసినట్లు చెప్పారు. సింగర్భ జంక్షన్ నుండి కప్పటివలస వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, తోకవలస నుండి డుంబ్రివలస వరకు రోడ్డు నిర్మాణం, భగ్గురవలస నుండి టోకురు వరకు గతుకులుగా ఏర్పడిన ధ్వంసమైన రోడ్డు నిర్మాణానికి సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కొండిభ గ్రామంలో తాగు నీటి సమస్యపై స్థానిక జడ్పిటిసి దీసరి గంగరాజు ఎంతో కృషి చేశారని గిరిజనులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, కో ఆప్షన్ సభ్యులు షేక్ మదీనా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పాగి అప్పారావు, సర్పంచ్‌లు సన్యాసిరావు, కొర్ర సింహాద్రి, సన్యాసిదొర, అప్పారావు, పున్నమి, కిల్లో మోస్య, లక్ష్మి, ఎంపిటిసిలు సార రత్నకుమారి, సన్యాసిరావు, అనంతగిరి మాజీ జడ్పిటిసి దూరు గంగన్నదొర, టోకురు మాజీ సర్పంచ్ సార దొన్ను వైసిపి మాజీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, అనంతగిరి సిపిఎం మండల నాయకులు సోమేల నాగులు, సింగులు, మామిడి కష్ణ, అనంతగిరి మాజీ వైస్ సర్పంచ్ జన్ని గుండు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న చైర్మన్, ఎమ్మెల్సీ, జెడ్‌పిటిసిలు

'ప్రేరణ'ను సద్వినియోగం చేసుకోండి

-సిఐ వినోద్ బాబు

ప్రజాశక్తి -చింతపల్లి: జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సిఐ వినోద్ బాబు సూచించారు. ఈనెల 30న చింతపల్లిలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. ఇన్నోవ్ సోర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సహకారంతో టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలో ఉద్యో గాలను కల్పిస్తారన్నారు. 18 నుంచి 25 ఏళ్ల వయసు కలిగిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు పదవ తరగతి, డిప్లమో, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ తదితర విద్యార్హత కలిగిన వారు నేరుగా తమ పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలు సమర్పించాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయంతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. విశాఖపట్నం, నర్సాపూర్, కోలార్, హెరీసూరు, బెంగళూరు వంటి ప్రాంతాల్లోని పేరొందిన కంపెనీల్లో నియామకాలు ఉంటాయన్నారు. నెలకు రూ.18,950 లు(ఇతర అలవెన్స్ లు) కలిపి వేతనం చెల్లిస్తారన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వివికెల ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు

ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం

వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని వందన్ వికాస కేంద్రాల ద్వారా అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. వందన్ వికాస కేంద్రాల ద్వారా అటవీ ఉత్పత్తులు కొనుగోలు, ప్రాసెసింగ్, విక్రయానికి సంబంధించి టెండరుదారులు, వెలుగు అధికారులు, ఏపీఈపిడిసిఎల్ ఇంజనీర్, హౌసింగ్ ఇంజనీర్ తదితరులతో గురువారం స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏడు మండలాల్లో వందన వికాస కేంద్రాల ద్వారా చింతపండు, జీడిపిక్కలు, పసుపు, జాఫరాలు కొనుగోలు చేసి వివికె సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం ఏడు మండలాల్లో జీడిపిక్కలు 150 మెట్రిక్ టన్నులు, కొండచీపుర్లు వై.రామవరం మండలంలో 18 వేలు, మారేడుమిల్లిలో 60 వేలు, పసుపు వై.రామవరంలో 2వేల కేజీలు, మారేడుమిల్లిలో 6వేల కేజీలు, చింతపండు రంపచోడవరంలో 3వేల కేజీలు, వై.రామవరంలో 3వేల కేజీలు, జాఫరాలు మారేడుమిల్లి మండలంలో 27 వేలు కేజీలు కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. చింతపండు, జీడిపిక్కలు వివికెల ద్వారా ప్రోసెస్ చేసి టెండర్ల ద్వారా అమ్మడం జరుగుతుందని, వచ్చిన ఆదాయాన్ని వందన వికాస కేంద్రాల సభ్యులకు సమానంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఏజెన్సీలోని కరెంటు, తాగునీరు, మరుగుదొడ్లు, లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి నివేదికల సమర్పించాలని పక్కా భవనాలు లేని వాటికి స్థలాలు గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి ఎస్.దేగలయ్య, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ ఐ.శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, డిపిఎం అపర్ణ, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు, తేనెటీగల శిక్షణదారులు శ్రీరామ్, హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఏపీఈపీడీసీఎల్ డిప్యూటీ ఇంజనీర్ మల్లికార్జునరావు, టెండరుదారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు పునఃప్రారంభం

సిపిఎం ధర్నాకు స్పందించిన అధికారులు

రైతుల నుండి కొనుగోలుచేసిన ధాన్యం లోడింగ్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని పెదమట్టపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పున:ప్రారంభించారు. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు పది రోజులుగా అధికారులు నిలిపి వేయడంతో బుధవారం సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేసిన విషయం విధితమే. దీనికి స్పందించిన అధికారులు గురువారం ధాన్యం కొనుగోలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ సిపిఎం నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. మండల పరిధిలోని చాలా గ్రామాల రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తెస్తే ఇక్కడ కొనుగోలు చేయకపోవడంతో ధాన్యం బస్తాలను కుప్పలుగా పేర్చి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని రైతుల ద్వారా తెలుసుకున్న సిపిఎం బాధిత రైతులను సమీకరించి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బుధవారం ధర్నా చేసినట్లు చెప్పారు. తమ సమస్య పరిష్కారం కావడంతో అవడంతో ధాన్యం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ ఏదైనా సిపిఎం పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం జరుగుతుందని చెప్పారు.

ప్రాధాన్యత గ్రామాలకు తక్షణమే ఆర్‌ఆర్ ఇవ్వాలి

ప్రజాశక్తి-కూనవరం

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య

కూనవరం మండలంలోని ముంపు ప్రాధాన్యత గ్రామాలకు తక్షణమే ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య డిమాండ్ చేశారు. స్థానిక మార్త శ్రీరామ్మూర్తి భవన్‌లో తలగాని నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బొర్రయ్య మాట్లాడుతూ గ్రామసభల పేరుతో ప్రభుత్వ అధికారులు ప్రజలను గందరగోళం పరుస్తున్నారని, నిర్వాసితుల ప్రజల మధ్య బేదాభిప్రాయాలు కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అటువంటి తప్పుడు పద్ధతులకు స్వస్తిపలికి నిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామసభలు త్వరితగతిన పూర్తి చేసి నిర్వాసితులకు చట్ట ప్రకారం మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఆఖరి నిర్వాసితుడికి కూడా న్యాయం జరిగే వరకు సిపిఎం ప్రజలకు అండగా ఉంటుందన్నారు. నిర్వాసితులందరూ ఐక్యంగా ఉండి ప్రభుత్వం నుండి న్యాయంగా రావలసిన ప్యాకేజీ కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, ఎం.నాగమణి, ఎంపిటిసి కారం జయసుధ, మండల నాయకులు తాలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రంపచోడవరం: రంపచోడవరం, చింతూరు ఐటిడిఎల పరిధిలో గల ఆరు ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సిబిఎస్‌సి సిలబస్ (ఇంగ్లీష్ మీడియం)లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వై.రామవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, అడ్డతీగల, రంపచోడవరం, చింతూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో (కో-ఎడ్యుకేషన్)లో ఒక్కో పాఠశాలలో బాలికలకు 30, బాలురకు 30 చొప్పున 6 పాఠశాలల్లో సుమారు 360 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 22 నుండి ఫిబ్రవరి 15వ తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 22 నుండి హాల్ టికెట్లు ఆన్లైన్‌లో అందుబాటులో ఉంటాయని, ఫిబ్రవరి 25న పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు https://twreiscet.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు సమీపంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో సంప్రదించాలని కోరారు.

2జి సేవలు తక్షణమే పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కొయ్యూరు: బిఎస్ఎన్ఎల్ అధికారులు హఠాత్తుగా ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ 2జి సేవలు నిలిపివేయడం సరికాదని, తక్షణమే 2జి సేవలను పునరుద్ధరించాలని ఎంపీపీ బడుగు రమేష్‌బాబు డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రజలు తమ అవసరాలకు కీప్యాడ్ ఫోన్లను వినియోగిస్తూ, బిఎస్ఎన్ఎల్ 2జి సిమ్‌లనే కొనుగోలు చేసుకుని వాడుతున్నారని తెలిపారు. వారికి ప్రస్తుతం 4జి, 5జి సేవలు వినియోగించుకునేంత పరిజ్ఞానం, ఆర్థిక స్తోమత లేదన్నారు. హఠాత్తుగా 2జి సేవలు నిలిపియడంతో సమాచారం రాకపోకలు నిలిచిపోయి వారంతా తీవ్ర అవస్థ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఇటీవల బిఎస్ఎన్ఎల్ జిఎంకు ఫోన్ చేయగా, 4జి సేవలతో పాటు, ఏజెన్సీలో 2జీ సేవలు కూడా కొనసాగిస్తామని చెప్పారని, పది రోజుల వ్యవధిలో 2జి సేవలు పూర్తిగా నిలిపివేయడం విస్మయం కలిగిస్తోందని పేర్కొన్నారు. ఏజెన్సీలో తరచూ వస్తున్న సాంకేతిక లోపాలను సరిచేయాలని ఎంపీపీ కోరారు.

మహారాజశ్రీ పాడేరు ఏజెన్సీ సబ్ జడ్జి వారి కోర్టులో
A.S.O.P. 2 / 2024

కిముడు పద్మావతి వగైరా ... పిటిషనర్లు

మరియు:

NIL ... రెస్పాండెంట్లు

ప్రకటన

పై నెంబరులో పిటిషనర్లు చనిపోయిన కిముడు మత్యారావు, తండ్రి దొయ్యకు తామే వారసులమని సక్సెషన్ సర్టిఫికేటు ఇప్పించ కోరి పిటిషను దాఖలు చేసినారు. కావున యిందు మూలంగా యావన్మంది ప్రజలకు తెలియ చేయుడవేమనగా **తే:10-02-2025ది ఉదయం 10-30 లకు** పై కోర్టులో హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న తెలియచేయ వలెను. లేనియెడల పిటిషనరుకు సక్షేషన్ సర్టిఫికేటు జారీ చేయడం అగునని తెలియ చేయడమైనది.

శ్రీనాథు ప్రసాదరావు
అడ్వకేట్, పాడేరు
తేది:23-1-25

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్ఠిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	9490099125	పూర్ణమార్కెట్	9490099676
మధురవాడ	8008596645	జగదాంబ	9490099434
గాజువాక	9849392359	జివియంసి	9490099483
అనకాపల్లి	8008736188	ద్వారకానగర్	9490099672
చోడవరం	9490099141	కంచరపాలెం	9490099135
నర్సీపట్నం	9440280411	మాదవధార	9490099675
పాడేరు	9490099142		
రంపచోడవరం	9440165617		

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

అరకులోయలో కేక్ కట్ చేస్తున్న దొన్ను దొర

ప్రజాశక్తి-యంత్రాంగం

అరకులోయ రూరల్: మండల కేంద్రం లోని టిడిపి అరకు ఇన్చార్జి, విజయనగరం ఏపీఎస్ ఆర్టీసీ బోర్డ్ రీజినల్ చైర్మన్ సియ్యరి దొన్ను దొర ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి కార్యకర్తలను, అభిమానులను పంచిపెట్టారు. అరకులోయ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ, లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి పేదల పక్షాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అరకులోయ టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టి బాబూరావు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఎంపిటిసి కుమార్, వైస్ ప్రెసిడెంట్ పాడి చందు నిర్మల, వార్డు నెంబర్ త్రినాధరావు, పద్మాపురం లోకోయ మహాదేవ్, యువ నాయకుడు పద్మనాయక్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు

పాడేరు: మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జిసిసి చైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, నవతరం రాజకీయాలకు నాంది పలికిన యువతరం నాయకుడు లోకేష్ అన్నారు. ఆయురారోగ్యాలతో ఉండి ఎన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పిటిసి సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, అందిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, మురళి సాగర్, కర్జా అచ్చిబాబు, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరాజు, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

పాడేరులో రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న కిడారి

పాడేరు : విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పాడేరులో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టె పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. కిల్లో రమేష్ నాయుడు స్వగ్రామమైన పాత పాడేరు ప్రభుత్వ పాఠశాలలో లోకేష్ 42వ జన్మదిన వేడుకలు చిన్నారులతో జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు పుస్తకాలతో పాటు పెన్సిల్లు పెన్నులు బిస్కెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, మాజీ సర్పంచులు బాకూరు బాలరాజు, మజ్జి భీమయ్య, ముడద వెంకటేశ్వర్లు, తాడయ్య, సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్, గోల్లోరి అబ్బాస్, యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, ముడద శ్రీనివాస్, బట్లోజ్ గురుపు చిరంజీవి, పి మణి, బాకా శివలక్ష్మి, దూరు రమణ పాల్గొన్నారు.

రంపచోడవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రంపచోడవరంలో స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబురమేష్, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షుడు మఠం విజయభాస్కర్‌తో కలిసి ఎమ్మెల్యే శిరీష కేక్ కట్ చేశారు. వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని మండలాల నుండి సుమారు 1000 మంది వైసిపి, ఇతర పార్టీల కార్యకర్తలు టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూనవరం : మండలంలోని కాచవరం గ్రామంలో మాజీ ఎంపీ సోడే రామయ్య, టిడిపి అరకు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. స్థానిక పాఠశాలలో పిల్లలకు బుక్స్, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొక్కిరేణి ఆదినారాయణ, సాని బుల్లియ్య, నల్లగొర్ల రాజు, పంచు రామకృష్ణ, మద్దివాటి వెంకటేష్, షేక్ సుభాని, దేగల శ్రీహరి, చేపల శ్రీను, తోటకూర వీర్రాజు, గడేసుల ప్రసాద్, మాగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు కేక్ కటింగ్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వడ్డి రాంబాబు, సత్యవతి, జజ్జవరపు శ్రీనివాస్ చౌదరి, కేసనకుర్తి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు : జీకే వీధి మండలం దారకొండ కమ్యూనిటీ హాల్లో కూటమి నాయకులు కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దారకొండ పిహెచ్‌సిలో వైద్యాధికారి డాక్టర్ కె.హిమబిందు చేతుల మీదుగా రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోయరాజు గోవింద్, కూటమి నాయకులు బి.సుందర్రావు, తగ్గి బంగారు రాజు, శోభ జగన్, కే వడాల్, మస్యరాజు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో సింగవరం సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. మర్రివాడ స్కూల్లో సుమారు 70 మంది పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొలిసింగి సత్యనారాయణ, కొర్రు రామమూర్తి, పొటుకూరు సన్యాసిరావు, కొరు పుల్లయ్య, వై వరహాల బాబు, సాలెపు సన్యాసిరావు, పలాల అబ్బాయిరెడ్డి, శ్యామల వరలక్ష్మి, పోతుల్లూరు దేవుడు పాల్గొన్నారు.

చీరలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే శిరీష

నేరాలు ఘోరాలు

కేంద్ర కారాగారంలోకి ఖైనీ ప్యాకెట్లు

ప్రజాశక్తి - ఆరిలోవ: విశాఖ కేంద్రకారాగారంలో ఇటీవల వరుస ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కేంద్ర కారాగారం గురువారం మరోసారి వార్తల్లోకి ఎక్కింది. కేంద్రకారాగారంలోని స్టీల్ ఫ్యాక్టరీలో ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరావు గురువారం తన లోదుస్తుల్లో ఖైనీ ప్యాకెట్లు తీసుకెళ్లారు. సిబ్బంది చేసిన సాధారణ తనిఖీల్లో ఈ ఖైనీ ప్యాకెట్లు లభ్యమయ్యాయి. జైలు అధికారులు దీనిపై సమగ్ర విచారణ చేపట్టారు.

అదృశ్యమైన బాలల ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : ఎంవిపి పోలీసుస్టేషన్ పరిధిలో ఈ నెల 21వ తేదీన అదృశ్యమైన ఇద్దరు విద్యార్థుల ఆచూకీ లభ్యమైంది. ఎంవిపి పోలీసులు కథనం ప్రకారం... సత్యవానిపాలెం, క్రాంతినగర్‌కు చెందిన చల్ల ధీరజ్ (13), మద్దిలపాలెం చైతన్యనగర్‌కు చెందిన దత్తి యశ్వంత్ (14) ఒకే ప్రాంతంలో ఉంటున్న భావన్ విద్యానికేతన్‌లో 9వ తరగతి చదువుతున్నారు. వీరిలో ధీరజ్ ఈ నెల 21వ తేదీ సాయంత్రం తన స్నేహితుడు యశ్వంత్ పుట్టినరోజు ఉందని, వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. అదే రోజు యశ్వంత్ కూడా ట్యూషన్‌కు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి కావస్తున్నా ఇరువురు ఇళ్లకు చేరకపోవడంతో కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో ఈ నెల 22వ తేదీన ఎంవిపి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సిఐ మురళీ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఎస్ఐ ధనుంజయనాయుడుకు విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఐ ధనుంజయ నాయుడు విచారణ చేపట్టారు. విచారణలో విద్యార్థులిద్దరూ మంగళవారం సాయంత్రం విశాఖ రైల్వేస్టేషన్‌కు చేరుకొని రైలుపై హైదరాబాద్ వెళ్లినట్లు నిర్ధారణకు వచ్చారు. హైదరాబాద్ పోలీసులకు ఎంవిపి పోలీసులు సమాచారం అందించారు. దీంతో హైదరాబాద్‌లో రైల్వే పోలీసులు విద్యార్థులను గుర్తించి పట్టుకున్నారు. ఎంవిపి పోలీసులు విద్యార్థులను తీసుకొచ్చేందుకు హైదరాబాద్ వెళ్లారు.

37 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామంలో నాటు సారా, మద్యం సీసాలను సీజ్ చేసి, వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సిఐ కుమారస్వామి, ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. గ్రామానికి చెందిన జి చిన్న అప్పారావు ఇంటిలో 37 మద్యం సీసాలు,3 లీటర్ల నాటు సారాతో పట్టుబడినట్లు తెలిపారు. మద్యం సిసాలను, నాటు సారా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి చిన్న అప్పారావును రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

యువతకు సురేష్ కుమార్ ఆదర్శం

ప్రజాశక్తి -పాడేరు/ హుకుంపేట: కష్టాలను అధిగమించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ ఎంతోమంది యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. అల్లూరి జిల్లా హుకుంపేట మండలానికి చెందిన సురేష్ కుమార్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎంఫిల్ కోసం సమర్పించిన ' గిరిజనాభివృద్ధి లో ఐటిడిఎల పాత్ర' పరిశోధనా పత్రాన్ని కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావుకు విజయనగరంలోని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్‌ను డాక్టర్ డివిజి శంకరరావు ప్రత్యేకంగా అభినందించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, సురేష్ కుమార్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని విద్య పట్ల మక్కువతో ఉన్నత విద్యా వంతులుగా ఎదిగి డాక్టరేట్ సాధించడం సంతోషంగా వుందన్నారు. ఆయన కృషి పట్టుదల నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు..

సురేష్‌కుమార్‌ను సన్మానిస్తున్న డివిజి శంకరరావు

సుభాష్ చంద్రబోస్ జయంతి

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: మండలంలోని ఖండ్రూం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు సంజీవరావు ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం ఏనలేని పోరాటం సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ బాలకృష్ణ, నిరంజన్, తులసీదాస్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కాలుష్యంపై గిరిజనుల ఆందోళన

ఆందోళన చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: మండల కేంద్రం డుంబ్రిగూడ, కించుమండ మధ్యలో కొత్త వలసలో ఏర్పడుతున్న కాలుష్యాన్ని నియంత్రణ చేయాలని స్థానిక గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు గురువారం రోడ్డు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ, కొత్తవలస గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణం చేపడుతుండ డంతో వాహనాల రాకపోకలతో దుమ్ము, దులి ఏర్పడుతుందన్నారు. దీంతో స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దుమ్ము ధూళి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు సంబంధిత హైవే అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆ గ్రామస్తులు వాపోతు న్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి దుమ్ము, దూలి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు సిపిఎం నేతల అభినందనలు


ప్రజాశక్తి కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-కూనవరం : కూనవరం మండల పరిషత్తు అభివృద్ధి అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయప్రసాద్‌ను కోతులగుట్ట ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం సిపిఎం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజాశక్తి ముద్రించిన 2025 క్యాలెండరు ఎంపిడిఒ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతర వార్తలు రాసే పత్రిక ప్రజాశక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, ఎంపీటీసీ జయసుధ, సర్పంచ్ నాగమణి, తాళ్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పొగాకు సాగు

సాగులో ఉన్న పొగాకు పంట

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలోని పలువురు రైతులు ముమ్మరంగా పొగాకు సాగు చేపట్టారు. అధిక లాభాలు అందించే అవకాశం ఉన్న ఈ పొగాకు పంటపై ఆసక్తి చూపుతున్నారు. అనువైన నేలలు, నీటి వసతి ఉన్న పొలాలలో రైతులు దాదాపు 2000 ఎకరాల్లో పొగాకు సాగు చేపట్టారు. బాగా ఎండిన పొగాకును క్వింటాల్‌కి రూ15,500 చొప్పున ప్రైవేటు కంపెనీలు కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ఈ పంటపై మొగ్గుచూపుటం జరుగుతుందని రైతులు పేర్కొన్నారు. మూడు నెలల్లో పంట చేతికొచ్చే అవకాశం ఉందని, ఆదాయం కూడా రూ.25వేలు నుండి రూ.35వేలు వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని రైతుల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

కూలీలతో మాట్లాడుతున్న ఎపిడి రాంబాబు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపీడి రాంబాబు గురువారం పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులతో శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలని, సిబ్బంది ఉపాధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని, కొలతలు సక్రమంగా నిర్వహించి ఉపాధి కూలీ సొమ్ములు బట్వాడాలో అవకతవకలు లేకుండా చూడాలని ఆదేశించారు. మండలంలోని 17.414 మంది ఉపాధి కూలీలు ఉండగా 349 సంఘాలును ఈనెల 30లోగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించకపోతే ప్రాణానికి ముప్పు

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న జికె.వీధి సిఐ వరప్రసాద్

ప్రజాశక్తి -సీలేరు : యువకులు వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందని జికె.వీధి సీఐ వరప్రసాద్ హెచ్చరించారు. జీకే.వీధి మండలం దారకొండ, గుమ్మిరేవులు పంచాయతీల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ మార్గంలో హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలపై యువత వస్తుండగా చూసి, వారిని ఆపి హెల్మెట్ ధారణ అవగాహన, సున్నితంగా హెచ్చరికలు చేశారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే చట్టరీత్యా నేరమని, దానికి వెయ్యి రూపాయలు అపరాధ రుసుము వసూలు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఆ వెయ్యి రూపాయలతో హెల్మెట్ కొనుగోలు చేసి ధరించాలని కోరారు. మారుమూల గిరిజన గ్రామాల్లో అసాంఘిక శక్తులకు ఎవరు ఆశ్రయం కల్పించవద్దని యువతకు సూచించారు. మావోయిస్టు కదిలికలపై ఆరా తీశారు. గంజాయి రవాణా, సాగు చట్టరీత్యా నేరమని అటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసుల నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదించాలని కోరారు. మారుమూల గ్రామాల్లో గిరిజనకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే.రవీంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువకునికి హెల్మెట్ పెడుతున్న సిఐ

ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడిని జయించాలి

ప్రజాశక్తి-మారేడుమిల్లి : ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడిని జయించి ఆరోగ్యవంతంగా ఉంటే విధినిర్వహణలో విజయం సాధించవచ్చని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఫిజియోథెరఫి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని, ఇందులో భాగంగా హైదరాబాద్ నిమ్స్ ప్రతినిధులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో ఫిజియోథెరఫి ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆరోగ్యం, మెరుగైన జీవనశైలిపై అవగాన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి రత్నకుమారి, సిబ్బంది కిరణ్, రేచల్, మనస్విని, కార్యదర్సులు విజయ్, సోమేశ్వరరావు, రాహుల్ అధిక సంఖ్యలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఫిజియోథెరపీలో పాల్గొన్న మండల పరిషత్ సచివాలయ సిబ్బంది

బాలికల వసతి గృహంలో తాగునీటి బోరు ఏర్పాటు

తాగునీటి బోరు ఏర్పాటు చేస్తున్న జెకెసిటి ట్రస్ట్ ప్రతినిధులు

ప్రజాశక్తి- అల్లూరి జిల్లా : చింతూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తాగునీటి బోరును జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్టు తరుపున ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో కొంతకాలంగా మంచినీటి బోర్లు మరమ్మతులకు గురి కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యార్థుల కాలకృత్యాలు ఇతర అవసరాలకు నీటి కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని స్థానిక ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించి తమ ట్రస్టు ద్వారా తాగునీటి బోరు ఏర్పాటు పనులు గురువారం చేపట్టారు. దీంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు జమాల్ ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హెచ్‌ఎం పావని, స్థానిక నాయకులు పి.సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్, పొదిలి రామారావు, తుర్రం తమ్మయ్య, జీకేసీటీ సభ్యులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతుల బోధనకు ప్రత్యేక నైపుణ్యత అవసరం

ప్రజాశక్తి -మధురవాడ: డిజిటల్ యుగంలో విద్యార్థులు అదనపు సమాచారం కోసం ఇంటర్‌నెట్ ద్వారా అనుసంధానం అవుతున్నారని, వారిని తరగతి గదిలో ఏకాగ్రతగా ఉంచాలంటే అధ్యాపకులు ప్రత్యేక నైపుణ్యాలను అలవరచుకోవాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు అన్నారు. గురువారం గీతం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధ్యాపక శిక్షణలో ఆన్‌లైన్‌లో మాట్లాడారు. తరగతి గదిలో అధ్యాపకులతో ముఖాముఖి చర్చలు, ఆలోచనలు రేకెత్తించే ప్రశ్నలు, సిలబస్‌లో లేని అదనపు సమాచారాన్ని అందించటం ద్వారా విద్యార్థులను కోర్సు పట్ల ఆసక్తి పెంచవచ్చుననిసూచించారు. ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ జివిఆర్.శర్మ మాట్లాడుతూ కాలానుగుణంగా అధ్యాపకులు బోధనా విధానాలు మార్చుకోవాలని, పరిశోధన ద్వారా లోతైన సమాచారాన్ని గ్రహించి విద్యార్థులకు అందించాన్నారు. స్టూడెంట్ ఎంగేజ్‌మెంట్ స్ట్రాటజీస్ పేరిట జరిగినకార్యక్రమంలో కార్పొరేట్ నిపుణులు సూరజ్ అరవింద్, అదిత్ పాల్గొన్నారు.

పింఛను ఇప్పించండి మహాప్రభో

ప్రజాశక్తి-అల్లూరి జిల్లా : అడ్డతీగల మండల కేంద్రంలోని వాల్మీకి నగర్‌కు చెందిన సాదే గైరమ్మ (70 సంవత్సరాలు) అనే వృద్ధురాలకు వృద్ధాప్య పింఛను కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా ఆమెకు పెన్షన్ ఇచ్చే నాధుడే కరువయ్యాడు. దీంతో ఆమె గురువారం ప్రజాశక్తి వద్ద కన్నీరుమున్నీరుగా తన గోడు వినిపించుకుంది. గైరమ్మ తెలిపిన వివరాలు ప్రకారం...

గైరమ్మ భర్త మావుళ్ళయ్యకు ఎన్‌టి.రామారావు ప్రభుత్వంలో రూ.50 పెన్షన్ ఇచ్చేవారు. ఆనాటి నుండి 2020 వరకు మావుళ్లయ్యకు పెన్షన్ వచ్చేది. ఆయన 2020లో చనిపోయిన తర్వాత నుండి ఆ పెన్షన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతుంది. ఆమె వృద్ధాప్య, వితంతు రెండు పింఛన్లకు ఆమె అర్హురాలు. అయినా ఆమెకు ఏ పింఛను ఇవ్వడం లేదు. దీనిపై స్థానిక ఎంపీడీవో ఆఫీసులో సంప్రదించగా ప్రస్తుతం లాగిన్ తీసుకోవటం లేదని సమాధానం చెప్పారు. ఎంపీడీవో వివరణ కోసం వెళ్లగా ఆమె ట్రైనింగ్ కోసం వెళ్లడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు పింఛను ఇప్పించండి మహా ప్రభువు అంటూ కన్నీరుపెట్టుకున్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి వృద్ధురాలికి పెన్షన్ ఇప్పించాలని పలువురు కోరుతున్నారు.

సాదె గౌరమ్మ

గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-కొయ్యూరు : మండలంలోని చింతలపూడి, గింజర్తి గ్రామాల్లో మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు గురువారం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న 45 పశువులకు వైద్యం అందించినట్లు డాక్టర్ రాజేష్ తెలిపారు. 210 పెద్ద పశువులకు, 82 పెయ్యలకు, 181 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు అందించామన్నారు. పశువులకు అందించే మేత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.

పశువులకు వైద్యం చేస్తున్న డాక్టర్ రాజేష్

విఆర్.పురం : మండలంలోని రేఖపల్లి పశు వైద్యాధికారి యం.రాజేశ్వరి ఆధ్వర్యంలో గురువారం రాజుపేట పంచాయతీ పరిధి సీతంపేట గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశువులకు వివిధ పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మినరల్ ప్యాకెట్లను అందజేస్తున్న డాక్టర్ రాజేశ్వరి

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

ప్రజాశక్తి-ఆనందపురం : మారుతున్న కాలంతో పాటు సమాజంలో ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలు, డిపాజిట్ ఖాతాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని ఎల్‌డిఎం శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలో వివేకానంద జూనియర్ కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషనల్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలు పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, నగదు లావాదేవీలు , వయవృద్ధులకు బ్యాంకింగ్ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఇటీవల కల్పించిన సదుపాయాలు డిపాజిట్ ఖాతాల అదనపు ప్రయోజనాల గురించి వివరింఆచరు.కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు, అశోక్ కుమార్, వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్స్ ఎస్ హరి, ఎస్ బాలకృష్ణ, కళాశాల డైరెక్టర్ ఈశ్వరరావు, ట్రైనర్స్ హేమంత్ రామ్ పాల్గొన్నారు.